భూసేకరణ పనులను పూర్తిచేయాలి

● వనపర్తి కలెక్టర్ తేజస్‌నందలాల్ పవార్

వనపర్తి, మే 23 : జిల్లాలో ఆయా విభాగాల కింద చేపడుతున్న భూ సేకరణ పనులను త్వరగా పూర్తయ్యే విధంగా చర్యలు చేపట్టాలని కలెక్టర్ తేజస్‌నందలాల్ పవార్ ఆధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో అధికారులతో భూసేకరణ, ముంపు గ్రామాల పునరావాస కేంద్రాల్లో మౌలిక వసతుల ఏర్పాటుపై గురువారం కలెక్టర్ వారాంతపు సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ భూసేకరణలో అధికారులకు క్షేత్రస్థాయిలో ఎదరువుతున్న ఇబ్బందులను ఆడిగి తెలుసుకున్నారు. ముంపు బాధిత గ్రామాల పునరావాస కేంద్రాల్లో మౌలిక వసతుల ఏర్పాట్లు వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. భూసేకరణ పునారావాస కేంద్రాల్లో మౌలిక వసతుల ఏర్పాటు విషయంలో లైన్ డిపార్ట్‌మెంట్ అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. వర్షాకాలంలో ఇబ్బందులు తలెత్తకుండా ఇరిగేషన్ కాల్వలు, చెరువులు, కాల్వల స్థితిగతులను ముందుగానే తెలుసుకొని అవసరమైన మరమ్మతులు చేసేవిధంగా లష్కర్లను పంపించాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. చెరువు కింద ఉన్న భూములు కబ్జా కాకుండా పరిరక్షించుకోవాలన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఎం.నగేశ్, భూసేకరణ డిప్యూటీ కలెక్టర్ సీ హెచ్ వెంకటేశ్వర్లు, ఆర్డీవో పద్మావతి, పంచాయతీ రాజ్ కార్యనిర్వహక ఇంజినీర్ మల్లయ్య ,ఇరిగేషన్ శాఖకు చెందిన ఇంజినీర్లు, భూసేకరణ విభాగం నుంచి గోకుల్ దాస్ పాల్గొన్నారు.

రైతులకు ఇబ్బందులు ఉండొద్దు

గోపాల్‌పేట, మే 23 : ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆదేశించారు. మండల కేంద్రంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గురువారం ఆయన పరిశీలించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ..రైతులు కొనుగోలు కేంద్రానికి ధాన్యం తెచ్చిన వెంటనే ఆరిన ధాన్యం తూకాలు వేసి సంచుల్లో నింపాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లో కూడా ధాన్యం వర్షంలో తడవకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని టార్పాలిన్ కవర్లతో కప్పాలని, కేంద్రానికి ధాన్యం వచ్చినప్పుడు హమాలీల కొరత లేకుండా చూసుకోవాలని సూచించారు. బరువు కొలిచే యంత్రాలు, గన్నీ బ్యాగులు, తేమ చూసే యంత్రాలు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే ఆన్‌లైన్‌లో నమోదు చేసి, రెండు మూడు రోజుల్లో రైతుల ఖాతాల్లో డబ్బులు జమ అయ్యేవిధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అనంతరం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, చెన్నూరులో ప్రాథమికోన్నత పాఠశాలను కలెక్టర్ పరిశీలించారు. ఆయన వెంట తాసీల్దార్ శ్రీనివాసులు, ఎంపీడీవో శంకర్‌నాయక్, ఎంఈవో శ్రీనివాస్‌గౌడ్, ఎంపీవో హుస్సేనప్ప, ఏపీవో నరేందర్, ఏపీఎం చంద్రకళ, పంచాయతీ కార్యదర్శి బాలరాజు ఉన్నారు.

గోపాల్‌పేటలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న వనపర్తి కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

అలంపూర్ ఎమ్మెల్యే విజయుడుకి ఆహ్వానం

ఎమ్మెల్యే విజయుడుకి ఆహ్వాన పత్రిక అందజేస్తున్న ఉర్సు కమిటీ సభ్యులు

అలంపూర్, మే 23: పట్టణంలో మత సామరస్యానికి ప్రతీకగా నిర్వహించుకునే షా అలీ ఫహీల్వాన్ దర్గా ఉర్సు సందర్భంగా ఈనెల 30 నుంచి ప్రారంభమయ్యే ఉత్సవాలకు నిర్వాహక కమిటీ సభ్యులు ఎమ్మెల్యే విజయుడుని ఆహ్వానించారు. ఈ మేరకు కర్నూలులో బుధవారం ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసి ఉర్సు ఆహ్వాన పత్రికను అందజేశారు. కార్యక్రమంలో షా అలీ ఫహీల్వాన్ దర్గా అభివృద్ధి కమిటీ చైర్మన్ హజ్రత్ షాహి అహ్మద్ ఓవైసీ, బీయాబాని, రిఫాయి , ఆల్ ఖాద్రీ, కమిటీ అధ్యక్షుడు రుక్కు, షఫీ, జనరల్ సెక్రెటరీ ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

ఎల్‌వోసీ అందజేత

ఉండవెల్లి, మే 23: మండలంలోని బస్వాపురం గ్రామానికి చెందిన వీరయ్య కుతూరు గాండ్ల విష్ణువర్ధనదేవి హైదరబాద్‌లోని నిమ్స్‌లో చికిత్స పొందుతున్నది. ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకోగా.. రూ.లక్షా50వేల ఎల్‌వోసీ మంజూరైంది. ఇందుకు సంబంధించిన చెక్కును ఎమ్మెల్యే విజయుడు గురువారం అందజేశారు.

పాలిటెక్నిక్ కళాశాలను అభివృద్ధి చేసుకుందాం

● మార్నింగ్ వాక్‌లో వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి

మార్నింగ్ వాక్‌లో పాల్గొన్న ఎమ్మెల్యే మేఘారెడ్డి

వనపర్తి టౌన్, మే 23 : చారిత్రక నేపథ్యం ఉన్న పాలిటెక్నిక్ కళాశాలను అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకుందామని ఎమ్మెల్యే మేఘారెడ్డి అన్నారు. గురువారం పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో మార్నింగ్ వాక్ నిర్వహించి పట్టణవాసులతో మాట్లాడారు. షటిల్, ఫుట్‌బాల్ అడి క్రీడాకారులను ఉత్సహపరిచారు. అక్కడ ఉన్న పురాతన బావిని , పాలిటెక్నిక్ కట్టడ నిర్మాణాలను పరిశీలించి పురాతన బావికి జాలి ఏర్పాటు, గతంలో మంజూరైన నిధులను వెనక్కి పంపకుండా సీఎంతో మాట్లాడి నిధులతో కళాశాలను అభివృద్ధి చేసుకుందామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. మార్నింగ్ వాక్‌లో మున్సిపల్ చైర్మన్ పుట్టపాగల మహేశ్, వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణ, కౌన్సిలర్లు సత్యంసాగర్, బ్రహ్మం, డాక్టర్ పగిడాల శ్రీనివాస్‌రెడ్డి, చీర్ల చందర్, మన్నెం కొండ, రమేశ్ ఉన్నారు.

కరాటే విద్యార్థులకు అభినందన

వనపర్తి టౌన్, మే 23 : ఈ నెల 18,19,20 తేదీల్లో గోవా రాష్ట్రంలో నిర్వహించిన అంతర్జాతీయ కరాటే పోటీల్లో ప్రతిభచాటిన వనపర్తి విద్యార్థులను గురువారం ఎమ్మెల్యే మేఘారెడ్డి అభినందించారు. అండర్-14, 21 విభాగాల్లో వినయ్‌కుమార్, శివప్రసాద్, తరుణ్, మహేశ్ అత్యుత్తమ ప్రతిభ కనబర్చి బంగారు పతకాలు సాధించారని, వీరిని ప్రోత్సహిస్తే మరిన్ని పతకాలు సాధిస్తారని ఎమ్మెల్యే అన్నారు. కార్యక్రమంలో మాస్టర్ మహేశ్, జయపాల్‌రెడ్డి ఉన్నారు.

యువత క్రీడల్లో రాణించాలి

పెద్దమందడి, మే 23: యువత చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని ఎమ్మెల్యే తూడి మెఘారెడ్డి అన్నారు. గురువారం మండలంలోని మద్దిగట్ల గ్రామంలో మండల కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త తూడి శ్రీనివాస్‌రెడ్డి తల్లిదండ్రులు వెంకటమ్మ, సాయిరెడ్డిల జ్ఞాపకార్థం నిర్వహిస్తున్న జిల్లాస్థాయి క్రీడా పోటీలను ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీపీ రఘుప్రసాద్, కాంగ్రెస్ పార్టీ నాయకులు , కార్యకర్తలు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

మానవాళికి గౌతమ బుద్ధుడు ఆదర్శం

జిల్లా కేంద్రంలో వైశాఖ పౌర్ణమిని నిర్వహిస్తున్న ఉద్యోగ, ప్రజా సంఘాల నేతలు

వనపర్తి టౌన్, మే 23 : మానవాళికి గౌతమ బుద్ధుడు ఆదర్శమని ఉద్యోగ, ప్రజా సంఘాల నేతలు అన్నారు. గురువారం వైశాఖ పౌర్ణమిని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని ఏకో పార్కులో ఉన్న గౌతమ బుద్ధుడి విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడారు. బుద్ధుడి తత్వ బోధన నేటి సమాజానికి ఆచరణీయమన్నారు. కార్యక్రమంలో ప్రజా వాగ్గేయకారుడు రాజారాంప్రకాశ్, ఉద్యోగ ప్రజా సంఘాల నేతలు గిరిరాజాచారి, నాయకంటి నర్సింహశర్మ, గంధం నాగరాజు, బండారు శ్రీనివాసులు, జానపద కళాకారుల సంఘం నాయకులు చీర్ల నాగేంద్రంసాగర్, సతీశ్‌యాదవ్, వెంకటస్వామి, గట్టయ్య, సాయికుమార్ శర్మ తదితరులు ఉన్నారు.

కొత్తకోట మండలంలో..

కొత్తకోట, మే 23 : మండలంలోని కనిమెట్ట గ్రామంలో బుద్ధపౌర్ణమి సందర్భంగా గురువారం బుద్ధ జయంతిని ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని పార్కులో ఉన్న బుద్ధ విగ్రహానికి మాజీ సర్పంచ్ గాధం పరమేశ్ పూలమాల వేసి నివాళుల్పించారు. కార్యక్రమంలో పరశురాం, రాఘవేందర్, సురేశ్, నర్సింహా రెడ్డి, చిన్నారెడ్డి పాల్గొన్నారు.

ఐకేపీ సిబ్బందికి యూనిఫాం క్లాత్

ధరూరు, మే 23 : ఎమ్మార్సీకి చేరుకున్న విద్యార్థుల యూనిఫాం క్లాత్‌ను ఎంఈవో సురేశ్ ఆదేశాల మేరకు ఎంఎన్‌వో రవీంద్రబాబు గురువారం ఐకేపీ సిబ్బందికి అందజేశారు. అన్ని పాఠశాలల జీహెచ్‌ఎంలు, హెచ్‌ఎంలు పాల్గొనగా కుట్టుపని నిమిత్తం సీసీలు స్వయం సహాయక సంఘాల మహిళలకు అందజేశారు. కార్యక్రమంలో ఏపీఎం శోభారాణి, కేటీ దొడ్డి ఏపీఎం గోపాల్, వీవోఏ పద్మ, గ్రామ సంఘం అధ్యక్షుడు ఖాజాబీ, సీఆర్‌పీలు తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

★ఒమేగా హోంకేర్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను, పిల్లలను చూసుకొనుటకు, ఇంటిపని, వంటపని చేయుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 20K. Ph: 8977639662 / 8977639663.
NT-327722-All

CHANGE OF NAME

★I, MOHAMMED REHMAT ALI, S/o : MOHAMMED KHASIM ALI, R/o: 6-3-57, Habeeb Nagar, Mahabub Nagar -509001, Changed My Name As MOHAMMED RAHMATH ALI
NT-MBNR

★I, TAYYABA FATIMA TAHSEEN, W/o : MOHAMMED MUJEEBUDDIN, R/o: 4-2-98/1, Beside Gandhi Road High School,Ramaiah Bowli, Mahabub Nagar - 509001, Changed My Name As TAYYABA FATHIMA
NT-MBNR

ప్రకటన

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794

గ్రూప్-1 పరీక్ష పకడ్బందీగా నిర్వహించాలి

● జోగులాంబ గద్వాల కలెక్టర్ సంతోష్

గద్వాల, మే 23 : టీఎస్‌పీఎస్సీ గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష జూన్ 9 ఉదయం 10:30గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ సంతోష్ గురువారం ప్రకటనలో అధికారులను ఆదేశించారు. జిల్లాలో 14సెంటర్లు ఏర్పాటు చేశామని మొత్తం 5,231మంది అభ్యర్థులు పరీక్ష రాస్తున్నారన్నారు. గ్రూప్-1 ప్రిలిమనరి పరీక్షను ఎటువంటి తప్పిదాలు లేకుండా నిర్వహించాలని అధికారులకు ఆదేశించారు. ఉదయం 9గంటల నుంచి అభ్యర్థులను పరీక్షా కేంద్రంలోకి అనుమతిస్తారని తెలిపారు. 10గంటల తర్వాత పరీక్షా కేంద్రంలోకి అభ్యర్థులను ఎట్టి పరిస్థితిలో అనుమతించ బడదన్నారు. అభ్యర్థులు తమ అడ్మిట్‌కార్డుతోపాటు ఆధార్, ఓటరు ఐడీ, పాన్ కార్డు లాంటి గుర్తింపు కార్డులు, బ్లూ, బ్లాక్ పాయింట్ పెన్నులు పరీక్షా రాయడానికి తెచ్చుకోవాలని సూచించారు. పకడ్బందీగా పరీక్ష నిర్వహించడానికి నలుగురు రూట్ అధికారులతో పాటు నలుగురు ఫ్లయింగ్ స్క్వాడ్స్‌తో పాటు 51మంది ఐడెంటిఫికేషన్ అధికారులు, 14మంది డీవోలను నియమించినట్లు కలెక్టర్ తెలిపారు.పరీక్షా కేంద్రాల్లో అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల్లో మరుగుదొడ్లు, తాగునీరు, ఫ్యాన్లు, లైట్లు, మెడికల్ సిబ్బంది అందుబాటులో ఉండేటట్లు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల్లోకి సెల్ ఫోన్, బ్లూటూత్ ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులకు అనుమతి లేదన్నారు. డీవోలు పరీక్ష రోజు ఉదయం 8గంటలకే పరీక్షా కేంద్రాలకు చేరుకుంటారని పరీక్ష పూర్తయ్యేవరకు కేంద్రం నుంచి ఎవరూ బయటకు వెళ్లడానికి వీలు లేదన్నారు. పరీక్షా కేంద్రాల్లో విద్యుత్ సరఫరా నిరంతరాయంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖల అధికారులకు ఆదేశించారు. పరీక్షా కేంద్రం లోకి గుర్తింపు కార్డు లేకుండా ఎవరిని అనుమతించబడదని తెలియజేశారు.

మాట్లాడుతున్న కలెక్టర్ సంతోష్

ఎన్‌వోసీ ఉంటేనే అనుమతులు

● అదనపు కలెక్టర్ చౌహాన్

అలంపూర్, మే 23: వెంచర్ వేసే నిర్వాహకులు నిబంధనల ప్రకారం అన్ని శాఖల నుంచి ఎన్‌వోసీ ఉంటేనే ప్లాట్లు వేసి విక్రయించుకోవడానికి అనుమతులు మంజూరు చేయబడతాయని అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్ అన్నారు. బుధవారం అలంపూర్‌లో వేసిన మూడు వెంచర్లను స్థానిక అధికారులతో కలిసి పరిశీలించారు. నిబంధనలను ఏ మాత్రం అతిక్రమించినా అనుమతులు రద్దు చేస్తామని సూచించారు. రెవెన్యూ, విద్యుత్, ఇరిగేషన్, మున్సిపల్ కమిషనర్ సరస్వతి, టౌన్ ప్లానర్ కుర్మయ్య తదితరులు ఉన్నారు.

పోలీసెట్ నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి

గద్వాల, మే 23 : శుక్రవారం నిర్వహించనున్న పాలీసెట్‌కు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ప్రభుత్వపాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ రామ్మోహన్ గురువారం ప్రకటనలో తెలిపారు. ఉదయం 11నుంచి మధ్యాహ్నం 1:30గంటల వరకు పరీక్ష కొనసాగుతుందని చెప్పారు. విద్యార్థులు ఉదయం 10గంటల లోగా తమకు కేటాయించిన కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు.11గంటలు దాటిన తర్వాత నిమిషం ఆలస్యమైనా అనుమతి ఉండదని స్పష్టం చేశారు. ముఖ్యంగా విద్యార్థులు హెచ్‌బీ పెన్సిల్, రబ్బర్, షార్ప్‌నర్, పెన్, హాల్‌టికెట్ వెంట తెచ్చుకోవాలన్నారు. ఏవైనా వివరాలు కావాల్సిన వారు 6301529448 శ్రీనివాసులను సంప్రదించాలని సూచించారు. గద్వాల జిల్లా కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాలలో హాల్ టికెట్ నెంబర్ 4404001నుంచి 4404400 వరకు, బాలికల జూనియర్ కళాశాలలో 4403001నుంచి 4403280వరకు, గోన్‌పాడ్ పాలిటెక్నిక్ కళాశాలలో 4401001 నుంచి 4401250 వరకు, ఎంఎల్‌డీ ప్రభుత్వ డిగ్రీకళాశాలలో 4402001నుంచి 4402700 వరకు నెంబర్లు కేటాయించినట్లు తెలిపారు. విద్యార్థులు సమయపాలన పాటించి పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు.

అర్హత పరీక్షకు ఏర్పాట్లు పూర్తి

వనపర్తి టౌన్, మే 23 : జిల్లావ్యాప్తంగా ఈనెల 24న నిర్వహించనున్న పాలిసెట్‌ను పకడ్బందీగా నిర్వహించాలని పరీక్షల కన్వీనర్ డాక్టర్ చంద్రశేఖర్ సూచించారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడు తూ జిల్లా వ్యాప్తంగా 10కేంద్రాలను ఏర్పాటు చేశామని, అందులో 2,394మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకానున్నారని తెలిపారు. జిల్లాకేంద్రంలో 5 కేంద్రాలు, పెబ్బేరులో 2, కొత్తకోటలో 2, పాన్‌గల్‌లో ఒకటి చొప్పున మొత్తం 10కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. ఇద్దరు పరిశీలకులుగా , ఒకరు రాష్ట్ర పరిశీలకులుగా, ముగ్గురు రూట్ అధికారులుగా విధులు నిర్వహించనున్నారని తెలిపారు.

నిమిషం నిబంధన..

ఉదయం 11 నుంచి 1.30 గంటల వరకు పరీక్ష కొనసాగుతుందని పరీక్ష హాల్‌కు గంటముందే విద్యార్థులను అనుమతిస్తామని, ఒక్క నిమిషం ఆలస్యమైనా పరీక్ష హాల్‌లోకి అనుమతి ఉండదని చెప్పారు. పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు హాల్‌టికెట్‌తోపాటు ఒక హెచ్‌బీ పెన్సిల్, బాల్ పాయింట్ పెన్ను, ఎరైజర్, షార్ప్‌నర్ తీసుకొని రావాల్సి ఉంటుందన్నారు. సెల్‌ఫోన్లు, ఎలక్ట్రికల్ వాచ్‌లు పరీక్షా కేంద్రంలోకి అనుమతించబడదని ఆయన చెప్పారు.

యువత క్రీడల్లో రాణించాలి

మానవపాడు, మే 23: యువకులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని జిల్లా యువజన క్రీడల శాఖాధికారి ఆనంద్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో నిర్వహిస్తున్న వాలీబాల్ సమ్మర్ క్యాంపును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సమ్మర్ క్యాంపు చాలా అద్భుతంగా ఉందని, చాలామంది యువకులు వాలీబాల్ నేర్చుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. జిల్లాలో మానవపాడు మండల కేంద్రానికి వాలీబాల్ క్రీడకు చాలా సంబంధం ఉందన్నారు. ఇక్కడ వాలీబాల్ ఆడుతూ రాష్ట్రస్థాయి వరకు ఎదిగిన క్రీడాకారులు ఉన్నారని గుర్తు చేశారు. చాలా మంది క్రీడాకారులు ఉపాధ్యాయులు, పోలీస్ కొలువులు సాధించారన్నారు. రాబోయే రోజుల్లో ఇక్కడ విరివిగా క్రీడా పోటీలు నిర్వహిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం గ్రామంలోని సీనియర్ క్రీడాకారులు, అధికారులను సన్మానించారు.

బీచుపల్లిలో ప్రత్యేక పూజలు

ఇటిక్యాల, మే 23: బీచుపల్లి క్షేత్రం బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని గురువారం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు ప్రహ్లాదాచారి, మారుతాచారి, సందీపాచారి, వాల్మీకి పూజారులు స్వామివారికి పంచామృతాభిషేకం, వాస్తుపూజ, సీతారాముల కల్యాణం, బలిహరణం, రథాంగహోమం, కుంభం కార్యక్రమాలను నిర్వహించారు. రాత్రికి పెద్దతేరు నిర్వహించారు. కార్యక్రమాలను ఆలయ కార్యనిర్వహణ అధికారి రామన్‌గౌడ్ పర్యవేక్షించారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా అశేషంగా తరలివచ్చిన భక్తులు స్వామివారిని దర్శించుకొని మొక్కులు తీర్చుకొన్నారు.

స్వామివారి పల్లకీసేవ నిర్వహిస్తున్న పూజారులు

వైభవంగా వెంకన్న కల్యాణం

మల్దకల్, మే 23 : స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో పౌర్ణమి సందర్భంగా గురువారం స్వామి కల్యాణం వైభవంగా నిర్వహించినట్లు ఆలయ చైర్మన్ ప్రహ్లాదరావు తెలిపారు. ఈవో సత్యచంద్రారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన కల్యాణోత్సవంలో ఉత్సవ విగ్రహాలను ఊరేగింపుగా తీసుకొచ్చి వేదమంత్రాలతో కల్యాణం నిర్వహించినట్లు తెలిపారు. మల్దకల్ గ్రామానికి చెందిన నర్సింహయ్యశెట్టి దంపతులు కల్యాణ దాతలుగ స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో అర్చకులు రమేశ్, శశాంకదాస్, రవి, చంద్రశేఖర్‌రావు, చంద్రశేఖర్‌రెడ్డి, పద్మారెడ్డి, వీరారెడ్డి శ్రీనివాసులు పాల్గొన్నారు.

టోల్‌ఫ్రీ నంబర్లపై అవగాహన

గద్వాల రూరల్, మే 23 : మండలంలోని ముల్కల్‌పల్లి గ్రామంలో ఉపాధిహామీ కూలీలకు లైఫ్ చేంజ్ ఫౌండేషన్ సభ్యులు ప్రభుత్వ ఎమర్జెన్సీ టోల్‌ఫ్రీ నెంబర్స్‌పై అవగాహణ కల్పించారు. 100, 1098, 108,181 నెంబర్లపై అవగాహన కల్పిస్తూ ఎలా వినియోగించాలో వివరించారు. కార్యక్రమంలో లైఫ్ చేంజ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు పరుశరామ్, సభ్యులు పాల్గొన్నారు.

దుండగులను కఠినంగా శిక్షించాలి

మదనాపురం, మే 23 : బీఆర్ఎస్ నాయకుడు శ్రీధర్‌రెడ్డిని దారుణంగా హత్య చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బిట్లి యాదగిరి గురువారం ప్రకటనలో డిమాండ్ చేశారు. చిన్నంబావి మండలం లక్ష్మీపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు శ్రీధర్‌రెడ్డి బుధవారం రాత్రి తన ఇంటి ఎదుట నిద్రిస్తుండగా గుర్తుతెలియని దుండగులు హతమార్చడం బాధాకరమైన విషయమన్నారు. బీఆర్ఎస్ పదేండ్ల పాలనలో ఎక్కడా కూడా ఇలాంటి ఘటనలు జరగలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాతనే హత్యా రాజకీయాలు జరుగుతున్నాయని విచారం వ్యక్తం చేశారు. నిష్పక్షపాతంగా దర్యాప్తు చేపట్టి నిందితులను కఠినంగా శిక్షించాలని పోలీస్ అధికారులను కోరారు.

జోగులాంబ ఆలయంలో చండీ హోమం

అలంపూర్, మే 23: పట్టణంలోని జోగులాంబ ఆలయంలో గురువారం పౌర్ణమిని పురస్కరించుకొని యాగశాలలో అర్చకులు చండీహోమం నిర్వహించారు. హోమంలో సుమా రు 114మంది భక్తులు పాల్గొన్నట్లు హోమంలో పాల్గొనే భక్తులు దేవస్థానం కౌంటర్‌లో రూ.వేయి రుసుం చెల్లించి రసీదు పొందాలని ఆలయ పాలక మండలి కమిటీ చైర్మన్ చిన్నకృష్ణయ్యనాయుడు, ఈవో పురేందర్‌కుమార్ తెలిపారు. దేవస్థానం నిత్యాన్నదాన సత్రంలో భక్తులకు అన్నప్రసాదములు వితరణ చేశారు.

అభయాంజనేయస్వామి ఆలయంలో ఆకుపూజ

అలంపూర్ చౌరస్తాలో వెలిసిన అభయాంజనేయ స్వామి ఆలయంలో పౌర్ణమి సందర్భంగా ఆకు పూజ ,అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాద వితరణ చేశారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం చేశారు.

ఘనంగా శివపార్వతుల కల్యాణం

కొత్తకోట, మే 23 : మండలంలోని కానాయపల్లి స్టేజీ సమీపంలోని దత్త కోటిలింగేశ్వర ఆలయంలో పౌర్ణమి సందర్భంగా గురువారం శివపార్వతుల కల్యాణం ఘనంగా నిర్వహించారు. ఆలయంలో శివలింగానికి అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. శివలింగానికి ఏకారుద్రాభిషేకం, పంచామృతాభిషేకం చేశారు. భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు పాల్గొన్నారు.

ధన్వంతరి వేంకటేశ్వరస్వామి..

అయిజ, మే 23: మండలంలోని ఉత్తనూరులో గురువారం పౌర్ణమిని పురస్కరించుకొని శ్రీదేవి భూదేవి సమేత ధన్వంతరి వేంకటేశ్వరస్వామి కల్యాణాన్ని నిర్వహించారు. వేదపండితులు కనులపండువగా నిర్వహించిన వేడుకల్లో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని కల్యాణాన్ని తిలకించి మొక్కులు చెల్లించుకొన్నారు.

పాఠశాలల ప్రారంభం నాటికి పనులు పూర్తిచేయాలి

● అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్

ఆత్మకూరు, మే 23: పాఠశాలల పునఃప్రారంభం నాటికి ఆయా పాఠశాలల్లో నిర్వహిస్తున్న పనులన్నీ పూర్తికావాలని అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ అన్నారు. మండలంలోని మూలమల్ల ఉన్నత పాఠశాల, ఆత్మకూరు ఉర్దూమీడియం ఉన్నత పాఠశాల, జూరాల ఉన్నత పాఠశాలలను గురువారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలల్లో జరుగుతున్న అమ్మ ఆదర్శ పాఠశాలల పనులను పరిశీలించారు. త్వరగా పనులను పూర్తిచేయాలని ఆదేశించారు. జూన్ 5 వరకు అన్ని పాఠశాలల్లో పనులను పూర్తిచేయాలని సూచించారు. మండలం మొత్తంగా 18పాఠశాలల్లో జరుగుతున్న పనులు వేగిరం చేయాలన్నారు. అన్ని పాఠశాలల్లో మూత్రశాలలు, మరుగుదొడ్లు, తాగునీరు, విద్యుత్, మౌలిక సదుపాయాలన్నీ సమకూర్చాలన్నారు. పాఠశాలల ప్రారంభం నాటికి పుస్తకాలు అందుబాటులో ఉంటాయన్నారు. ఆదర్శ పనుల్లో నాణ్యత లోపించకుండా నిర్వహించాలని సూచించారు. కార్యక్రమంలో ఎంఈవో భాస్కర్‌సింగ్, కమిషనర్ నాగరాజు, ఏఈ మహ్మద్ ఆజమ్, పాఠశాలల హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పనులను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్

పాఠశాలల పరిశీలన

అమరచింత, మే 23 : మండలకేంద్రంతోపాటు మండలంలోని నందిమల్ల, ఈర్లదిన్నె, కృష్ణంపల్లి, చింతరెడ్డిపల్లి గ్రామాల్లో గురువారం అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ పర్యటించారు. ఎంపీడీవో శ్రీనివాసులు, ఎంఈవో భాస్కర్‌సింగ్‌తో కలిసి అదనపు కలెక్టర్ ఆయాగ్రామాల్లోని అమ్మ ఆదర్శ పాఠశాలలు, నర్సరీలు, శానిటేషన్ పనులను పరిశీంచారు. అనంతరం మండల కేంద్రంలోని మహిళా సమాఖ్య భవనంలో కుట్టుమిషన్ కేంద్రాన్ని మున్సిపల్ కమిషనర్ నూరుల్ నదిబ్‌తో కలిసి పరిశీలించారు. మహిళా సంఘాల సభ్యులు ప్రభుత్వం అందజేస్తున్న వడ్డీలేని రుణాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలని సూచించారు. కార్యక్రమంలో వెలుగు ఏపీఎం శ్రీనివాసులు, పలువురు సీసీలు ఉన్నారు.

నేటినుంచి ఇంటర్ అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ పరీక్షలు

వనపర్తి టౌన్, మే 23 : నేటి నుంచి జూన్ 1 వరకు జరగనున్న ఇంటర్ అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా ఇంటర్ విద్యాధికారి మద్దిలేటి పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని పలు పరీక్షా కేంద్రాల్లో ఏర్పాట్లను గురువారం ఆయన పరిశీలించారు. జిల్లావ్యాప్తంగా మొత్తం 13 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపార